క్లుప్తంగా

బంగారు నామం బహూకరణ

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం ఉత్తరం వైపు ఏడుకొండల్లో ఆరో కొండపై పారిజాత వృక్షాల్లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా నలుమూల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. జంగారెడ్డిగూడెంకు చెందిన అబ్బిన దత్తాత్రేయ, సత్యవతి దంపతులు, వారి కుటుంబ సభ్యులు స్వామివారికి సుమారు రూ.60 వేలు విలువైన బంగారు నామం బహూకరించినట్టు ఈఓ మానికల రాంబాబు తెలిపారు. బండారు సత్యనారాయణ, యూడుపుగంటి వెంకట సుబ్బారావు, కోనేటి హనుమంతరావుల సాయంతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశామన్నారు.

వరద బాధితులకు లయన్స్ క్లబ్ వితరణ

చింతలపూడి: విజయవాడ వరద బాధితుల సహాయార్థం స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిల్లపల్లి అపార్ట్‌మెంట్ వాసులు ముందుకొచ్చారు. శనివారం వరద బాధితుల కోసం సేకరించిన రూ.25 వేలు విలువైన బియ్యం, నిత్యావసర వస్తువులు, దుస్తులు, వంట సామగ్రిని విజయవాడ తరలించారు. లయన్స్ క్లబ్ సభ్యుడు జల్లిపల్లి శివాజీ నేతృత్వంలో సింగ్ నగర్, వాంబే కాలనీలో బాధితులకు వాటిని అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు చిల్లపల్లి విజయలక్ష్మి, కార్యదర్శి చింతనిప్పుల మాధవి, జోన్ చైర్ పర్సన్ వల్లీ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

తాడిచర్లలో బస్సు షెల్టర్ ప్రారంభం

కామవరపుకోట: మండలంలో తాడిచర్ల కాలనీలో నిర్మించిన బస్ షెల్టర్‌ను ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ శనివారం ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యార్థం దాతల సాయంతో గ్రామ సర్పంచ్ పార్థసారథి బస్ షెల్టర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన న్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ, టీడీపీ నాయకులు కిలారు సత్యనారాయణ, ఏఎంసీ మాజీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అశోక్ మృతికి సంతాపం

జంగారెడ్డిగూడెం: చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్ అకాల మృతికి సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి, మండల కార్యదర్శి ఎం.జీవరత్నం సంతాపం వ్యక్తం చేశారు. సీపీఎం స్థానిక కార్యాలయంలో ఏర్పాటుచేసిన సంతాప సభలో వారు మాట్లాడారు. మండల కమిటీ సభ్యులు జి.సూర్యకిరణ్, ఎ.ప్రభాకరరావు, పి.చంటి పాల్గొన్నారు.

రహదారిపై దిగబడిన లారీ

కుక్కునూరు: స్థానిక ఆర్ అండ్ బీ రహదారిపై భారీ గుంతల కారణంగా లారీ క్రింద భాగం రోడ్డుకు తాకి లారీ ముందుకు కదలక ఇరుక్కుపోవడంతో శనివారం రాత్రి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. మండలంలోని చిరవెల్లి నుంచి ఊకలోడుతో వెళ్తున్న లారీ కుక్కునూరు పోలీస్‌స్టేషన్ ఎదుట రోడ్డు పై గోతుల్లో లారీ క్రింద భాగం ఇరుక్కుపోయి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ రహదారిని పునర్నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

అట్టహాసంగా గణేష్ నిమజ్జనాలు

ద్వారకాతిరుమల: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం గణేష్ నిమజ్జనాలు అట్టహాసంగా జరిగాయి. స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో వినాయకునికి ముందుగా ఉత్సవ కమిటీ సభ్యులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం కొబ్బరికాయలు కొట్టి ఊరేగింపును ప్రారంభించారు. వసంత్‌నగర్ కాలనీలో భారీ అన్నసమారాధనను నిర్వహించా రు. వేంపాడులో గణేష్ నిమజ్జన ఊరేగింపు కన్నులపండువగా జరిగాయి. పంగిడిగూడెం పోలవరం కాలువలో విగ్రహ నిమజ్జనలు వైభవంగా జరిగాయి.

గిరిజన గ్రామాలను వీడని ముంపు



పడవపై రాకపోకలు సాగిస్తున్న రుద్రమకోట వాసులు



శనివారం నీటమునిగే ఉన్న రుద్రమకోట రహదారి

● పడవల్లోనే రాకపోకలు ● 13 రోజులుగా ఇబ్బందులు

వేలేరుపాడు: గోదావరి, శబరి నదుల నీటిమట్టాలు క్రమేపీ తగ్గుతున్నాయి. ఐనా వేలేరుపాడు మండలంలో గ్రామాల్లో ముంపు కొనసాగుతోంది. కొన్ని గ్రామాల రహదారులు, వంతెనలు నీటమునిగే ఉన్నాయి. భద్రాచలం వద్ద శనివారం రాత్రి 7.30 గంటలకు 38.9 అడుగులకు నీటిమట్టం చేరింది. వేలేరుపాడు మండలంలోని 19 గ్రామాలు 13వ రోజు కూడా జలదిగ్బంధనంలోనే ఉన్నాయి. వేలేరుపాడు నుంచి రుద్రమకోట వెళ్లే రహదారి నీటమునిగే ఉంది. రేపాకగొమ్ము గ్రామానికి వెళ్లే రహదారి, వేలేరుపాడు నుంచి తాట్కూరుగొమ్ము వెళ్లే రహదారి ముంపు నుంచి బయట పడింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. వేలేరుపాడు నుంచి కొయిదా వెళ్లే రహదారిలో మేళ్లవాగు, ఎద్దెలవాగు, టేకూరు వాగుల వంతెనలు ఇంకా నీటిలోనే మునిగి ఉన్నాయి. దీంతో దిగువ ప్రాంతంలో ఉన్న 18 గిరిజన గ్రామాలు జలదిగ్బంధనంలోనే ఉన్నాయి. దీంతో ప్రజలు పడవలపైనే ప్రయాణిస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారు.

రాజీ మార్గంలో కేసుల పరిష్కారం

జంగారెడ్డిగూడెం: సామరస్య ధోరణిలో సమస్య పరిష్కరించుకోవడం ద్వారా ప్రశాంతంగా జీవించడానికి జాతీయ లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతాయని చైర్మన్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సీహెచ్ కిషోర్‌కుమార్, జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కేఎస్‌ఆర్ తేజస్వి అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌లో కేసులను రాజీ మార్గంలో పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. పరిస్థితుల ప్రభావం వల్ల కోర్టు కేసుల్లో ఉన్న కక్షిదారులు కేసుల నుంచి విముక్తిపొంది, సంతోషకరమైన జీవితం గడిపేందుకు లోక్ అదాలత్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృథా చేసుకోకుండా లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 53 క్రిమినల్, 9 చెక్కు బౌన్స్, 2 మనోవర్తి, 2 గృహహింస, 12 సివిల్, 7 బీఎస్ఎన్ఎల్‌కు సంబంధించి, 5 బెంచ్‌కోర్టు కేసులు పరిష్కారమైనట్టు కిషోర్‌కుమార్ తెలిపారు. ఆయా కక్షిదారులకు రూ.56,23,307 పరిహారం రూపంలో అందించినట్టు చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాదులు యు.ఏసుబాబు, బి.లతాకుమారి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి మధుబాబు



జంగారెడ్డిగూడెంలో లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్న జడ్జిలు కిషోర్‌కుమార్, తేజస్వి

లోక్ అదాలత్‌లో 116 కేసుల పరిష్కారం

చింతలపూడి : స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 116 కేసులు పరిష్కరించినట్టు కోర్టు వర్గాలు తెలిపాయి. కాంపౌండింగ్ ఫీజు క్రింద రూ.10,08,20,200, బ్యాంక్ బీఎస్ఎన్ఎల్ కేసులు కలిపి రూ.38,563 వసూలు చేసినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి సి.మధుబాబు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. లోక్ అదాలత్ వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. ఇరుపక్షాలు రాజీ పడటం ద్వారా ఇరుపక్షాలు గెలిచినట్టేనని చెప్పారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్ ఎండీ అక్బర్ అలి, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఆర్థిక సాయం

లింగపాలెం: ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ అకాల మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి ఉపాధ్యాయులు ఆర్థిక సాయం అందించారు. 15 సంవత్సరాలుగా ధర్మాజీగూడెం బాలుర ప్రభుత్వ వసతి గృహంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న లింగపాలెం మండలం మఠంగూడెం పంచాయతీ చంద్రన్నపాలెం గ్రామానికి చెందిన శ్రీకాకొల్లు ఆనందరావు కొన్ని రోజుల క్రితం ప్రమాదానికి గురై మృతిచెందారు. ధర్మాజీగూడెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బీవీఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులే ఆనంద్ కుటుంబ సభ్యులను పరామర్శించి, భార్య లక్ష్మికి రూ.13 వేలు అందజేశారు.

ఏచూరి మృతికి సంతాపం

కుక్కునూరు: సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల సీఐటీయూ తీవ్ర సంతపం వ్యక్తం చేసింది. శనివారం దాచారం గ్రామంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఏచూరి సంతాప సభను పోచారపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఆయా సంఘా నాయకులు సాయికిరణ్, లక్ష్మయ్య, ఉప్పే మహాలక్ష్మయ్య, పూనెం పోసిబాబు, పోచారపు వెంకన్నబాబు, లాడే వెంకట్రావు, మెడవరపు రమాదేవి, కృపాజ్యోతి, మంగ, శ్రీలత, పున్నమ్మ, సుజాత, విశ్వనాథ్ పాల్గొన్నారు.

భారీ అన్నసమారాధన



జగన్నాథపేట వినాయకస్వామి ఆలయం వద్ద అన్నసమారాధన

పోలవరం రూరల్: వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా 8వ రోజు శనివారం పోలవరం జగన్నాథపేటలోని వినాయక ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. సుమారు నాలుగు వేల మంది భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. పాత పోలవరంలో సిద్ధి వినాయక స్వామికి పూజలు చేశారు. మహిళలు భక్తి శ్రద్ధలతో భజనలు చేశారు. ఆదివారంతో వినాయక చవితి మహోత్సవాలు ముగియనున్నాయి.

హిందీ భాషపై పట్టు సాధించాలి

టి.నరసాపురం: విద్యార్థులు హిందీ భాషపైనా పట్టు సాధించాలని బండివారిగూడెం ఎంపీయూపీ పాఠశాల హెచ్‌ఎం డి.బాజా అన్నారు. పాఠశాలలో శనివారం హిందీభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బాజా మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఒకటి కంటే ఎక్కువ భాషాలు నేర్చుకోవడం చాలా అవసరమన్నారు. హిందీ భాషను నేర్చుకోవడం వల్ల విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. సర్పంచ్ శిరీష, నాయకులు కాశీ మాట్లాడుతూ మహాత్మాగాంధీ దేశ స్వాతంత్ర్యంతో పాటుగా హిందీ భాషాభివృద్ధికి ఎంతో కృషి చేశారని వివరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. విజేతలకు సర్పంచ్ నాళం శిరీషా, కాశీ దంపతుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్, గ్రామస్తులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

ఘనంగా హిందీ భాషా దినోత్సవం

జంగారెడ్డిగూడెం: స్థానిక ప్రతిభ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హిందీ విభాగం ఆధ్వర్యంలో హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ టీచర్ శ్యామల ఆధ్వర్యంలో వివిధ రకాల హిందీ ఆధారిత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సరోజా రెడ్డి మాట్లాడుతూ ఏటా సెప్టెంబర్ 14న హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీ భాష ఔన్నత్యాన్ని తెలిపే గీతాలు, నృత్యాలు, ఉపన్యాసాలు, నాటికలతో ఉర్రూతలూగించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్స్ సుభాష్ రెడ్డి, సింధూషా రెడ్డి, హిందీ ఉపాధ్యాయినులు శ్యామల, శ్రీదేవి, వాణి, రిజ్వానా, పూర్వపు విద్యార్థి ఉదయభాస్కర్ దంపతులు పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో ఉపాధ్యాయుల సత్తా

ద్వారకాతిరుమల: యూటీఎఫ్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఏలూరులోని ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. అందులో భీమడోలు డివిజన్ నుంచి పాల్గొన్న ద్వారకాతిరుమల మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు సత్తా చాటారు. 45 ఏళ్ల వయస్సు పైబడిన 400 మీటర్ల వాకింగ్ మహిళా విభాగంలో పంగిడిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు పైడి రాజేశ్వరి ప్రథమ, పురుషుల విభాగంలో దొరసానిపాడు ఎంపీయూపీ పాఠశాల ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు నంబూరి రాంబాబు ద్వితీయ స్థానాల్లో నిలిచారు. క్యారమ్స్ డబుల్స్ విభాగంలో పంగిడిగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు మద్దాల పెద్దిరాజు, భీమడోలు మండలానికి చెందిన అబ్దుల్లా ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వారకాతిరుమల క్రికెట్ టీమ్ 38 పరుగుల తేడాతో చింతలపూడి జట్టుపై విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ఆదివారం జంగారెడ్డిగూడెంలో ఆ డివిజన్ టీంపై జరిగే ఫైనల్ మ్యాచ్‌లో ద్వారకాతిరుమల టీం ఆడనుంది. ఫైనల్‌కు చేరుకున్న జట్టును యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు జి.దేవానందరావు, రాంబాబు, మండల అధ్యక్ష కార్యదర్శులు జయరాజు, శ్రీనివాస్‌లు అభినందించారు.



ఫైనల్‌కు చేరుకున్న ద్వారకాతిరుమల క్రికెట్ టీం



క్యారమ్స్ డబుల్స్ విభాగం విజేతలు



పైడి రాజేశ్వరి



నంబూరి రాంబాబు

పవిత్రోత్సవాల్లో ప్రత్యేక పూజలు



వేకువజామున పవిత్రోత్సవాల పూజలు చేస్తున్న అర్చకులు

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామి క్షేత్రంలో పవిత్రోత్సవాల్లో భాగంగా శనివారం మూడో రోజు వేకువ జాము నుంచే విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, సప్త కలశస్నపన, పవిత్ర అరోహణ, శాంతి హోమం, చతుర్వేదధ్యాయనం, నీరాజన మంత్రపుష్పాలు వంటి పూజలు నిర్వహించారు. అర్చకులు, వేద పండితులు వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈనెల 15న పవిత్ర విసర్జన, మహాపూర్ణాహుతి, దీక్షా విరమణ, మహాదాశీర్వచనం, పండిత సత్కారాలు నిర్వహిస్తామని ఈఓ కొండలరావు తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి గర్భాలయ దర్శనం పునఃప్రారంభిస్తామని ఈఓ పేర్కొన్నారు.



విశేష అలంకరణలో స్వామి ఉత్సవ మూర్తులు

వరద బాధితులకు దుస్తుల పంపిణీ



బాధితులకు దుస్తులు పంపిణీ చేస్తున్న నాయకులు

కుక్కునూరు: వరద బాధితులకు ఉంటామని యూటీఎఫ్ పోలవరం నాయకులు ఉప్పే మహాలక్ష్మయ్య అన్నారు. శనివారం మండలంలోని వరద బాధితులకు యూటీఎఫ్, సీఐటీయూ సంఘాల ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. బాధితులను ఆదుకునేందుకు దాతల నుంచి దుస్తులు, కూల్ డ్రింక్స్, బిస్కెట్లు సేకరించి పంపిణీ చేశామని నాయకులు తెలిపారు. బాధితులకు ప్రభుత్వం న్యాయమైన ప్యాకేజీ ఇచ్చి తరలించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు యర్నం సాయికిరణ్, పట్ల లక్ష్మయ్య, పూనేం పోసిబాబు, భుక్యా శివగిరి, కొణతాల నాగేంద్ర ప్రసాద్, దేవబత్తుల నాగచైతన్య, పోచారపు వెంకటేశ్వర్లు, వెంకన్నబాబు, మెడవరపు రమాదేవి, జ్యోతి, మంగ, పున్నమ్మ, సుజాత, శ్రీలత గొమ్ముగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయానికి స్టీల్ గేటు బహూకరణ



విజయదుర్గ ఆలయానికి స్టీల్ గేటును బహూకరించిన దాతలు

జంగారెడ్డిగూడెం: స్థానిక విజయదుర్గమ్మ ఆలయ సింహద్వారానికి దాతలు స్టీల్ గేటును బహూకరించారు. శనివారం విజయదుర్గమ్మను దేవరపల్లి గ్రామానికి చెందిన శ్రీకాకుళపు నాగయ్యగుప్తా, జయలక్ష్మి దంపతులు, శ్రీకాకుళం సాయిమణికంత, జాహ్నవి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఆలయ సింహద్వారానికి రూ.1 లక్ష విలువ చేసే స్టీల్ గేటను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. దాతలను ఆలయ పురోహితులు పెద్దింటి చరణ్ దీక్షితులు వేదాశీర్వాదం అందించగా, ఆలయ శాశ్వత కమిటీ అధ్యక్షుడు మారిశెట్టి రాధాకృష్ణ, సభ్యులు రామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు అమ్మవారి శేషవస్త్రాలతో సత్కరించారు. రాజ పురోహిత్ అశోక్ సింగ్, గుడిమెట్ల యుగంధర్, నందనపు అప్పలరాజు, యర్రం ఉదయ్ కుమార్, జల్లిపల్లి శివకృష్ణ, వనమా రాంబాబు, జోరిగే సాయిరాం, చిన్ని జయలక్ష్మి, పరిపూర్ణ, వందనపు బాల త్రిపుర సుందరి, యర్రం గీత తదితరులు పాల్గొన్నారు.



